## :: “శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం” ::

### :: రచన : శ్రీ త్యాగరాజ స్వామి కృతి – గానం : డా॥ కొల్లూరు వందన – 25.01.2022 ::

**01.** పల్లవి : ఎందరో మహానుభావులు । అందరికీ వందనములు ॥
ఎందరో మహానుభావులు । అందరికీ వందనములు ॥ ॥ ఎందరో ॥

**02.** అనుపల్లవి : చందురు వర్ణుని అందచందమును హృదయార ।
విందమున జూచి బ్రహ్మానంద మనుభవించువా ।
రెందరో మహానుభావులు ॥ ॥ ఎందరో ॥

**03.** చరణం : సామ గాన లోల మనసిజ లావణ్య ధన్య
మూర్ధన్యు లెందరో మహానుభావులు ॥ ॥ ఎందరో ॥

**04.** చరణం : మానస వన చర వర సంచారము నిలిపి
మూర్తి బాగుగ పొడగనే వారెందరో మహానుభావులు ॥ ॥ ఎందరో ॥

**05.** చరణం : సరగున పాదములకు స్వాంతమను ।
సరోజమును సమర్పణము సేయు ।
వారెందరో మహానుభావులు ॥ ॥ ఎందరో ॥

**06.** చరణం : పతిత పావనుడనే పరాత్పరుని గురించి ।
పరమార్థమగు నిజమార్గముతోను పాడుచును ।
సల్లాపముతో స్వరలయాది రాగముల తెలియు ।
వారెందరో మహానుభావులు ॥ ॥ ఎందరో ॥

**07.** చరణం : హరి గుణ మణి మయ సరములు గళమున ।
శోభిల్లు భక్త కోటు లిలలో తెలివితో చెలిమితో ।
కరుణ గల్గి జగమెల్లను సుధా దృష్టిచే బ్రోచు ।
వారెందరో మహానుభావులు ॥ ॥ ఎందరో ॥

**08.** చరణం : హొయలు మీఱ నడలు గల్గు సరసుని సదా ।
కనుల చూచుచును, పులక శరీరులయి ఆనంద ।
పయోధి నిమగ్నులయి ముదంబునను యశముగల ।
వారెందరో మహానుభావులు ॥ ॥ ఎందరో ॥

**09.** చరణం : పరమ భాగవత మౌని వర శశి విభాకర సనక సనందన ।
దిగీశ సుర కింపురుష కనక కశిపు సుత నారద తుంబురు ।
పవన సూను బాలచంద్ర ధర శుక సరోజ భవ భూ సుర వరులు ।
పరమ పావనులు ఘనులు శాశ్వతులు కమల భవ సుఖము
సదానుభవులు గాక ॥ ॥ ఎందరో ॥

**10.** చరణం :
నీ మేను నామ వైభవంబులను నీ పరాక్రమ ధైర్యముల శాంత మానసము నీవులను ।
వచన సత్యమును, రఘువర నీయెడ సద్భక్తియు జనించకను దుర్మతములను కల్ల ।
జేసినట్టి నీమది నెరింగి సంతసంబునను గుణ భజనా2నంద కీర్తనము సేయు ।
వారెందరో మహానుభావులు ॥ ॥ ఎందరో ॥

**11.** చరణం :
భాగవత రామాయణ గీతాది శృతి శాస్త్ర పురాణపు మర్మములను ।
శివాది షణ్మతముల గూఢములన్ ముప్పది ముక్కోటి సురాంత రంగముల ।
భావమ్ముల నెరిగి భావ రాగ లయాది సౌఖ్యముచే చిరాయువుల్ కలిగి ।
నిరవధి సుఖాత్ములై త్యాగరాజాప్తులైన వారెందరో మహానుభావులు ॥ ॥ ఎందరో ॥

**12.** చరణం :
ప్రేమ ముప్పిరి గొను వేళ నామము తలచేవారు ।
రామ భక్తుడైన త్యాగరాజనుతుని నిజ దాసులైన ।
వారెందరో మహానుభావులు ॥ ॥ ఎందరో ॥

\- - -